స్థలాల అమ్మకానికి వేళాయె!

- హౌసింగ్‌బోర్డు ఏడోఫేజ్‌లో స్థలాల అమ్మకానికి చర్యలు
- ఈ నెల 11న వేలం వేసేందుకు సిద్ధమైన అధికారులు
- వైన్‌షాపు ముందున్న స్థలం వదిలేయడంపై విమర్శలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): అత్యంత ఖరీదైన హౌసింగ్ బోర్డు స్థలాలు వేలానికి రెడీ అయ్యాయి. కేపీహెచ్‌బీ ఏడోఫేజ్‌లో హైటెక్ సిటీ నుంచి జేఎన్‌టీయూ వైపు వచ్చేటప్పుడు ఉన్న రహదారివైపు ఉన్న స్థలాల అమ్మకానికి నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ నెల 11న ఉదయం 11 గంటలకు కేపీహెచ్‌బీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2లోని హౌసింగ్‌బోర్డు ఫంక్షన్ హాల్‌లో వేలం వేస్తున్నట్లు అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కైత్లాపూర్‌లో రూ.2 లక్షలు, తొమ్మిదో ఫేజ్‌లో రూ.5 లక్షలు, ఏడోఫేజ్‌లో రూ.10 లక్షలు డీడీ తీసుకున్న వారు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హత ఉంటుందన్నారు.

అమ్మకానికి రెడీ చేసిన ప్లాట్లు ఇవే

హౌసింగ్‌బోర్డు వెస్ట్రన్ డివిజన్‌లో 19 ప్లాట్లకు వేలం వేస్తుండగా, కైత్లాపూర్‌లో 36.16 గజాలు, తొమ్మిదో ఫేజ్‌లో 232.55 గజాలు మినహాయిస్తే మిగిలిన 17 ప్లాట్లు కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ లోనివి కావడం గమనార్హం. ఇక్కడ నివాసానికి అయితే రూ.1.25లక్షలు, వాణిజ్య ప్లాట్ అయితే రూ.1.50 లక్షలుగా హౌసింగ్‌బోర్డు అధికారులు నిర్ణయించారు. వేలంలో దక్కించుకున్న వారికి ఈ సారైనా ప్లాట్ కేటాయిస్తారా లేదా అన్నది సందేహమే. గతంలో రెండు దఫాలుగా 24 ప్లాట్లకు వేలం వేస్తే ముగ్గురంటే ముగ్గురే డబ్బులు చెల్లించడం గమనార్హం. కోర్టు కేసులు, రోడ్డు ఆక్రమణల నుంచి విడిపించి ఇవ్వకపోవడంతో వేలంలో పాడుకున్న వారు సైతం వెనక్కి తగ్గారు. ఈసారి మాత్రం డీడీ ధరలు పెంచడం వల్ల చిన్నచిన్న వ్యక్తులు వేలంలో పాల్గొనరు. ఏడోఫేజ్‌లో ప్రస్తుతం విక్రయిస్తున్న వాణిజ్య ప్లాట్లకు మంచి గిరాకీ ఉంటుంది. కాకపోతే ఆయా ప్లాట్లు కమర్షియల్ లే అవుట్‌లో ఉన్నాయా అంటే సందేహమే. తాము రిజిస్ట్రేషన్ చేయిస్తామని హౌసింగ్‌బోర్డు అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో అది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ సర్వీస్ రోడ్డు వైపు ఉన్నా ఆయా ప్లాట్లకు సర్వీసు రోడ్డు నుంచి కనీసం ఐదు అడుగుల మేర స్థలం వదిలేసి మాత్రమే మిగతా గజాలకు లెక్కకట్టి విక్రయించాల్సి ఉంది. ఇవన్నీ అధికారులు చూశారా అన్నది తెలియాల్సి ఉంది.

వైన్‌షాపు వద్ద ఉన్న స్థలాన్ని వదిలేయడంపై విమర్శలు

ఎంతో విలువైన సుమారు 700-800 గజాల స్థలాన్ని వేలం నుంచి మినహాయించడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం వేలానికి ఉంచిన ప్లాట్ ధరలతో పోలిస్తే ఇక్కడ అదనంగా 25-30శాతం అధిక ధర పలుకుతుందన్న విషయం అధికారులకు తెలుసు. సుమారు రూ.150 కోట్లు విలువ చేసే స్థలం అప్పనంగా ప్రైవేటు వ్యక్తులు వినియోగించుకునేలా వ్యవహరిస్తున్నది ఎవరు? ఏడోఫేజ్‌లో గెలాక్సీ వైన్‌షాప్ ముందున్న స్థలం వేలంలోకి రాకుండా అడ్డుకున్నది ఎవరు? కనీసం సరిహద్దులు కూడా నిర్ణయించకపోవడం వెనక ఉన్న మతలబు ఏంటి? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.



వేలానికి పెట్టిన స్థలంలో ఏర్పాటు చేసిన బోర్డు


వేలం ప్రక్రియలో చేర్చకుండా వదిలేసిన స్థలం

హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉండటంతో ఇక్కడి వాణిజ్య ప్లాట్లకు పోటీ బాగా ఉంటుందని ప్రచారం జరుగుతుంది. ఏడోఫేజ్‌లో రూ.1.5లక్షలు నిర్ణయించినా రూ.1.75 నుంచి రూ.2.25 వరకు వేలంలో దక్కించుకోవచ్చనే చర్చ జరుగుతోంది.

వివాదాలు లేని స్థలాలకే వేలం

మా పరిధిలో ఉన్న స్థలాల జాబితాను టీజీహెచ్‌బీ హెడ్ ఆఫీస్‌కు ఇచ్చాం. నోటిఫికేషన్ కూడా వైస్ చైర్మన్ అండ్ ఎండీ ఇచ్చారు. ఏడోఫేజ్‌లో వైన్ షాపు ముందున్న స్థలం రోడ్డు విస్తరణలో పోయే అవకాశం ఉండటంతో వేలం నుంచి మినహాయించాం. ఎలాంటి వివాదాలు లేని స్థలాలను వేలం వేయబోతున్నాం. గతం కంటే ఎక్కువ మంది వేలంలో పాల్గొంటారని ఆశిస్తున్నాం. రిజిస్ట్రేషన్ చేయించే బాధ్యత మాదే.

- కిరణ్‌బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వెస్ట్రన్ డివిజన్, టీజీహెచ్‌బీ

ఘనంగా అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠోత్సవం


ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

అల్లాపూర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మూసాపేట్ డివిజన్‌లోని గూడ్స్ షెడ్ రోడ్డులో పోచమ్మ, ఎల్లమ్మ ముత్యాలమ్మ, బంగారు మైసమ్మ, ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమానికి కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. అమ్మవార్ల దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి బి-బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, గొట్టిముక్కల వెంకట్, ఎల్లేష్, సప్పిడి భాస్కర్, నారాయణ, తూము సంతోష్, మల్లేష్, శ్రవణ్, బాలరాజ్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన


నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

హైదర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని పాపారాయుడు నగర్, బాలకృష్ణనగర్, దీనబంధు కాలనీల్లో ఎంటమాలజీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి నీరు నిల్వవున్న ప్రాంతాలు, వస్తువులను తనిఖీ చేశారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెంది ఎలాంటి రోగాలు వస్తాయో ప్రజలు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నీటి సంపులు, బిల్డింగ్‌పైన సింటెక్సులు, పూల కుండీలు, పూల కుండీల కింద ఉండే ప్లాస్టిక్ ప్లేట్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు వంటి వాటిల్లో నీరు నిల్వలేకుండా చూడాలని ప్రజలకు సూచించారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

అల్లాపూర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడురోజులుగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో 3వ రోజైన బుధవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. స్వామివారి లడ్డూ వేలం పాటలో తలాటం శ్రీనివాసరావు దంపతులు రూ.1,10,116లకు లడ్డూ కైవసం చేసుకున్నారు. కార్యక్రమాలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కాయతి యాదవ రెడ్డి, పిల్లి తిరుపతి, సిరికి శ్రీనివాస్, బోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

● అభినందనలు



ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ఇవ్వడం సంతోషకరమని బీజేపీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. ఈ మేరకు బుధవారం మందకృష్ణను పార్క్ హయత్ హోటల్‌లో కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. *- కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి)*

● జన్మదిన శుభాకాంక్షలు



వివేకానందనగర్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు జన్మదినం సందర్భంగా ఆమెరికాలోని డల్లాస్‌లో కార్పొరేటర్ రోజాదేవితో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలవడంతో ఆయలన జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు.
- హైదర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి)

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 17, వంకాయ 23, బెండకాయ 45, పచ్చి మిర్చి 40, బజ్జీ మిర్చి 28, కాకరకాయ 45, బీరకాయ 50, క్యాబేజీ 18, బీన్స్ 135, క్యారెట్ 35, గోబి పువ్వు 23, దొండకాయ 18, చిక్కుడుకాయ 75, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 19, క్యాప్సికం 57, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 45, ఉల్లిగడ్డ 20, మామిడి కాయ 15-20, అరటికాయ 9-11, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడ దుంప 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఆర్‌సీబీ విజయంతో సంబరాలు


కేపీహెచ్‌బీలో సంబరాలు చేసుకుంటున్న యువత

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఐపీఎల్‌లో ఆర్‌సీబీ విజయం సాధించడంతో మంగళవారం రాత్రి యువత కేపీహెచ్‌బీలో సంబరాలు చేసుకున్నారు. విరాట్ కోహ్లీ ప్లకార్డులు చేతబట్టుకొని సాధించావు విజయం అంటూ యువత కేరింతలు కొట్టింది. కేపీహెచ్‌బీ కమాన్, ఆర్ఆర్ చికెన్ సెంటర్, కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ ప్రాంతాల్లో యువత బాణసంచా కాల్చి రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.

సర్దార్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

అల్లాపూర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బోరబండ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ కుటుంబ సభ్యులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి ధైర్యం చెప్పారు. నిరుపేదలను ఇబ్బంది పెట్టటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనితీరుందని, తాను కట్టుకున్న చిన్న ఇంటిని కూడా కూల్చివేసి వేధించటంతో తట్టుకోలేక సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని కృష్ణారావు హెచ్చరించారు. ఎవరూ ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీం, నాగుల సత్యం, నూర్, హమీద్, రఫీక్ పాల్గొన్నారు.


సర్దార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే

అమ్మవారికి పూజలు

మూసాపేట డివిజన్ పరిధిలోని జనతానగర్‌లో ఎల్లమ్మ, పోచమ్మ తల్లి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. గ్రామదేవతల చల్లనిచూపుతో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, పగడాల బాబూరావు, మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తుకారం, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ ఈటల రాజేందర్‌తో ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, ఫ్యాకల్టీ

ఎంపీ ఈటలను కలిసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.అలివేలు మంగమ్మ బుధవారం ఎంపీ ఈటల రాజేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఏడాది విద్యార్థులు సాధించిన విజయాలు, ఏటా పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య గురించి వివరించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కళాశాల భవనంపై మరో అంతస్తు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఎంపీని కలిసిన వారిలో ఫ్యాకల్టీ డా.కరుణాకర్, డా.వేణు, డా.జానారెడ్డి, ఏవీ శర్మ తదితరులు ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లు ప్రకటించాకే

స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

గచ్చిబౌలి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పలువురు బీసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాధవరావు, బీఎస్పీ నాయకుడు వంగూరు శ్రీనివాసులు సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. బీసీ రిజర్వేన్లు ప్రటించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు ఆయన్ను కోరారు. అప్పుడే బీసీలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు.


ఆర్ కృష్ణయ్యను కలిసిన బీసీ నాయకులు


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

సీవరేజ్ పనుల పరిశీలన

హైదర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కొత్తలైన్లు వేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం హైదర్‌నగర్ రామ్‌నరేష్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజ్ లైన్ పనులను కాలనీ అసోసియేషన్ సభ్యులతో, వాటర్ వర్క్స్ సిబ్బందితో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కాలనీలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాటర్ వర్క్స్ ఏఈ ప్రియాంక, జీహెచ్ఎంసీ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టీబీ రహిత దేశాన్ని నిర్మిద్దాం

కూకట్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్తిభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐ టెక్నాలజీతో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమత, టీబీ నియంత్రణ సూపర్‌వైజర్ మోహన్ తెలిపారు. బుధవారం కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో 117 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, 14 మంది అనుమానితులను గుర్తించామన్నారు. ప్రతి ఒక్కరూ క్షయవ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, శ్వాస తీసుకున్నప్పుడు చాతీలో నొప్పి, అసౌకర్యం, అలసట, బలహీనత వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే, నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని తెలిపారు.


కూకట్‌పల్లిలో టీబీ నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

మున్నూరు కాపులకు పటేల్ గెజిట్ కేటాయించాలి

కూకట్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపులకు పటేల్ గెజిట్ కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మున్నూరు కాపులు అత్యధిక సంఖ్యలో ఉన్నారన్నారు. వేరే కులస్తుల మాదిరిగా తమ పేరు చివర పటేల్‌గా గుర్తింపు ఉండాలన్నారు. అలా చేస్తే చట్టబద్ధత, ప్రభుత్వ వ్యవస్థలో మున్నూరు కాపులకు ప్రత్యేక స్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం సభ్యుడు వాసాల బాలరాజు, పగడాల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న లక్ష్మణ్‌పటేల్ తదితరులు

గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తుల మృతి

చందానగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తులు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద సుమారు 50 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి పడిపోయి ఉన్నాడు. స్థానికులు చందానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. అతడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

మరో వ్యక్తి..

చందానగర్ ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద గత నెల 25న గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో ఉండగా స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది చందానగర్ పోలీసుల సహకారంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 31న మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. వీరి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే 94906 17118, 87126 63184 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్

సమస్యలు పరిష్కరించాలి

మియాపూర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. ఆయన డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యల గురించి మాట్లాడారు. పార్కుల అభివృద్ధి, విధి దీపాల సమస్య తదితర అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


ఆర్ కృష్ణయ్యను కలిసిన శేరిలింగంపల్లి బీసీ నాయకులు

బీసీ రిజర్వేషన్లు ప్రకటించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

గచ్చిబౌలి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పలువురు బీసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాధవరావు, బీఎస్పీ నాయకుడు వంగూరు శ్రీనివాసులు సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. బీసీ రిజర్వేన్లు ప్రటించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు ఆయన్ను కోరారు. అప్పుడే బీసీలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కబ్జాకు యత్నించిన వారిపై కేసు

చందానగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టుల ఇళ్ల స్థలాలను కబ్జా చేసేందుకు యత్నించిన వారిపై కేసు నమోదైన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ గ్రామంలోని సర్వే నంబర్ 174లో జర్నలిస్టుల గృహ నిర్మాణం కోసం ఏకరం భూమిని ప్రభుత్వం కేటాయించింది. అయితే ఈ స్థలంలోకి కొందరు వ్యక్తులు ప్రవేశించి హద్దులకు ఏర్పాటు చేసిన స్తంభాలను ధ్వంసం చేశారు. దీంతో చందానగర్ మున్సిపల్ కమిషనర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

హైదర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని పాపారాయుడు నగర్, బాలకృష్ణనగర్, ధీనబంధు కాలనీల్లో ఎంటమాలజీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి నీరు నిల్వవున్న ప్రాంతాలు, వస్తువులను తనిఖీ చేశారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెంది ఎలాంటి రోగాలు వస్తాయో ప్రజలు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నీటి సంపులు, బిల్డింగ్‌పైన సింటెక్సులు, పూల కుండీలు, పూల కుండీల కింద ఉండే ప్లాస్టిక్ ప్లేట్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు వంటి వాటిల్లో నీరు నిల్వలేకుండా చూడాలని ప్రజలకు సూచించారు.


స్టార్ సర్కిల్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గోపీచంద్ మన్నం, అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాస్

నానక్‌రాంగూడలో స్టార్ సర్కిల్ ఆవిష్కరణ

రాయదుర్గం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి నానక్‌రాంగూడ జంక్షన్‌లో హెచ్‌ఎండీఏ సహకారంతో స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్టార్ ఆకారపు శిల్పం ఏర్పాటు చేసి పూలమొక్కలతో అలంకరించారు. దీనిని మంగళవారం స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ గోపీచంద్ మన్నం, అర్బన్ ఫారెస్టు డైరెక్టర్ కె.శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ.. నగరంలో ఒక ముఖ్యమైన భాగాన్ని అందంగా తీర్చిదిద్ది ఆరోగ్యకరమైన, పచ్చని హైదరాబాద్ కోసం భాగస్వాములు కావడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

అల్లాపూర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడురోజులుగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో 3వ రోజైన బుధవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. స్వామివారి లడ్డూ వేలం పాటలో తలాటం శ్రీనివాసరావు దంపతులు రూ.1,10,116లకు లడ్డూ కైవసం చేసుకున్నారు. కార్యక్రమాలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కాయతి యాదవ రెడ్డి, పిల్లి తిరుపతి, సిరికి శ్రీనివాస్, బోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ముంపు సమస్యలకు చెక్ పెట్టేలా!

- వర్షాకాలం నేపథ్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న అధికారులు
- ముమ్మరంగా నాలాల్లో పూడికతీత పనులు
- దెబ్బతిన్న రోడ్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసేలా ప్రణాళికలు
- నిత్యం ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణ ఉండేలా చర్యలు

చందానగర్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ముంపు సమస్య తలెత్తకుండా జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు చర్యలు ప్రారంభించారు. ముంపు ప్రాంతాల్లో నాలాల పూడికతీత పనులు మొదలుపెట్టారు. ఈ పనులను రెండు విడతలుగా చేపట్టనున్నారు. ప్రతి సంవత్సరం జనవరి నుంచి మే 31 వరకు,రెండవ విడత పనులు నవంబర్ నుంచి డిసెంబర్‌లో వర్షాకాలం పూర్తయిన తరువాత పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగిస్తారు. ప్రస్తుతం మొదటి విడత పనులు దాదాపు పూర్తయ్యాయని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారు. శేరిలింగంపల్లి జోన్‌లోని చందానగర్ సర్కిల్-21 పరిధిలో వర్షాకాలం దృష్ట్యా ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్. పారిశుధ్య అధికారులు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. సర్కిల్ పరిధిలో మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్లు ఉన్నాయి.


చందానగర్ వేముకుంటలో..


జవహర్‌కాలనీ నాలాలో జరుగుతున్న పనులు

పనులు జరిగేదిలా..

మాదాపూర్ డివిజన్‌లో 7.29 కిలోమీటర్లకు రూ62.5 లక్షలు, మియాపూర్ డివిజన్‌లో 2.9 కిలోమీటర్లకు రూ.15.5 లక్షలు, హఫీజ్‌పేట డివిజన్‌లో 4.24 కిలో మీటర్లకు రూ.56.5 లక్షలు, చందానగర్ డివిజన్‌లో 5.32 కిలోమీటర్ల నాలా, డ్రైనేజీలకు రూ.134.5 లక్షలు కేటాయించారు. నాలుగు డివిజన్లకు వేర్వేరుగా కాంట్రాక్టర్లకు పనులు అప్పగించారు. నాలాలు, డ్రైనేజీలలో తీసిన చెత్తాచెదారాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 40 వాహనాల్లో తీసుకెళ్లి మొదట ఆయా డివిజన్లలోని ఖాళీ ప్రదేశాలలో వేస్తారు. అనంతరం జవహర్‌నగర్‌లోని డంపింగ్ యార్డుకు తరలిస్తారు. ఈ ఏడాదికి గాను చందానగర్ సర్కిల్ నుంచి 888 టన్నుల పూడికను తరలించారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, హఫీజ్‌పేట్, మియాపూర్, చందానగర్ డివిజన్ల ప్రజలకు వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. రోడ్లపై వర్షంనీరు నిలవకుండా చూస్తాం. మాన్‌సూన్ టీమ్‌లను ఏర్పాటు చేసి రోడ్లపై గుంతలు లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తాం.

-ఆర్.ఇందిరాబాయ్, ఈఈ, చందానగర్ సర్కిల్


కైలాస్‌నగర్ నాలాలో జరుగుతున్న పూడికతీత పనులు

మాన్‌సూన్ టీమ్‌లకు కొత్త వాహనాలు

వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలికంగా మరమ్మతుల కోసం మాన్‌సూన్ టీమ్‌లను ఏర్పాటు చేస్తారు. గతంలో ఇంజనీరింగ్ అధికారులు లేకుండా సిబ్బంది వెళ్లి మరమ్మతులు చేసేవారు. అయితే ఈ సంవత్సరం నుంచి ఇంజనీరింగ్ స్థాయి అధికారి కూడా మాన్‌సూన్ వాహనంలో వెళ్లి పనులను పర్యవేక్షించే విధంగా ఉన్నతాధికారులు ఆదేశాలలు జారీ చేశారు. వీరి కోసం ప్రత్యేక వాహనాలను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకోనున్నారు. చందానగర్ సర్కిల్‌లోని నాలుగు డివిజన్లకు నాలుగు కొత్త వాహనాలు రానున్నాయి.

సీవరేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కొత్తలైన్లు వేస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం హైదర్‌నగర్ రామ్‌నరేష్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజ్ లైన్ పనులను కాలనీ అసోసియేషన్ సభ్యులతో, వాటర్ వర్క్స్ సిబ్బందితో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. కాలనీలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణలోకి తీసుకుని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాటర్ వర్క్స్ ఏఈ ప్రియాంక, జీహెచ్‌ఎంసీ ఏఈ రాజీవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అధికారులు

టెలికాంనగర్‌లో పార్కు స్థలం కబ్జా

రాయదుర్గం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ టెలికాం నగర్‌లో కొందరు వ్యక్తులు పార్కు స్థలాన్ని కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై కాలనీవాసులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారులకు అధికారుల అండదండలు ఉండటంతోనే రెచ్చిపోతున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పార్కు స్థలాలను కాపాడతామని, అభివృద్ధి చేస్తామని చెబుతున్న అధికారులు దీనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి టెలికాంనగర్‌లో పార్కు స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు కోరుతున్నారు.


అధికారులు ఏర్పాటు చేసిన బోర్డుకు నల్లరంగు వేసిన కబ్జాదారులు

పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు

- పర్యావరణ పరిరక్షణ ప్రకటనలకే పరిమితం
- ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించాలంటున్న ప్రజలు


రోడ్డు పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు

భెల్‌కాలనీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వాలు, ఎన్‌జీఓలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజలు పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రతి ఏటా జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని నామమాత్రంగా జరుపుకుంటుండడంతో ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రధాన, అంతర్గత రహదారుల్లో ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. పర్యావరణానికి హాని కలిగించడంతో పాటు భూగర్భ జలాలు కలుషితమవుతున్నప్పటికీ అధికారుల్లో మాత్రం స్పందన లేదు. దీంతో ప్లాస్టిక్ బ్యాగుల వాడకాలను నిషేధించాలన్న నిబంధనలు నీరుగారి పోతున్నాయి. ప్రధాన, అంతర్గత రహదారుల్లో ఎక్కడ పడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా నల్లగండ్ల కూరకాయల మార్కెట్‌లో రోడ్డుకి ఇరువైపులా కుప్పలుగా పోసి కాల్చివేస్తున్నారు. బెల్ ఎంఐజీ, ఎల్‌ఐజీ కాలనీల్లోని చెత్తను సైతం భెల్ ప్రాంతంలో వేస్తున్నా టౌన్‌షిప్ అధికారులు పట్టించుకోవడం లేదు. భెల్‌టౌన్‌షిప్‌లో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాలను నిరోధించేందుకు ఎస్టేట్ అధికారులు పెద్ద ఎత్తున ప్రచారాలు చేపట్టాల్సిన అవసరం ఉందని, కేవలం నిబంధనలు పెట్టినంతమాత్రాన ఫలితం ఉండదని కాలనీవాసులు అంటున్నారు.

సర్దార్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

అల్లాపూర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బోరబండ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సర్దార్ కుటుంబ సభ్యులను కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారికి ధైర్యం చెప్పారు. నిరుపేదలను ఇబ్బంది పెట్టటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనితీరుందని, తాను కట్టుకున్న చిన్న ఇంటిని కూడా కూల్చివేసి వేధించటంతో తట్టుకోలేక సర్దార్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కాంగ్రెస్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని కృష్ణారావు హెచ్చరించారు. ఎవరూ ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని కోరారు. గౌసుద్దీన్, లింగాల ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీం, నాగుల సత్యం, నూర్, హమీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.


సర్దార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

అమ్మవారికి పూజలు

మూసాపేట డివిజన్ పరిధిలోని జనతానగర్‌లో ఎల్లమ్మ, పోచమ్మ తల్లి గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. గ్రామదేవతల చల్లనిచూపుతో ప్రజలందరికీ మేలు జరగాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్‌కుమార్, పగడాల బాబూరావు, మైనార్టీ అధ్యక్షుడు గౌసుద్దీన్, డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తుకారం, నరేశ్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తుల మృతి

చందానగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తులు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ వద్ద సుమారు 50 సంవత్సరాల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి పడిపోయి ఉన్నాడు. స్థానికులు చందానగర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా చికిత్స కోసం గాంధీ అస్పతికి తరలించారు. అతడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

మరో వ్యక్తి ..

చందానగర్ ఎస్‌బీఐ బ్యాంక్ వద్ద గత నెల 25న గుర్తుతెలియని వ్యక్తి అనారోగ్యంతో ఉండగా స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ సిబ్బంది చందానగర్ పోలీసుల సహకారంతో గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 31న మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. వీరి గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే 94906 17118, 87126 63184 నంబర్లలో సంప్రదించాలని పోలీసులు సూచించారు.


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మియాపూర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్‌కు చెందిన లికియాబేగంకు మంజూరైన రూ.32వేల చెక్కును బుధవారం ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరెడ్డి, కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

గచ్చిబౌలి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని శ్రీరాంనగర్‌లో ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి పూల కుండీలను ఏర్పాటు చేయడంపై వాహనదారులు మండిపడుతున్నారు. రోడ్డుపై ఏర్పాటు చేసిన కుండీలను వెంటనే తొలగించాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శ్రీరాంనగర్ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుంది. ఇలాంటి రోడ్డును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.


రోడ్డుపై ఏర్పాటు చేసిన పూల కుండీలు


ప్రత్యేక అలంకరణలో విశ్వేశ్వరస్వామి

విశ్వేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చందానగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా, అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ 10వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కార్యక్రమంలో భాగంగా పంచామృతాభిషేకాలు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, దీక్షధారణ, రుత్విక్ వరుణ తదితర ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం అంకురార్పణ, యాగశాల ప్రవేశం, వాస్తుపూజ, హోమం, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, నీరాజన మంత్రపుష్పం నిర్వహించారు.

సరస్వతీ దేవి ఆలయంలో మహా చండీహోమం

భెల్‌కాలనీ, జూన్ 4(ఆంధ్రజ్యోతి): భెల్ టౌన్‌షిప్‌లోని జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రారంభమైన 18వ వార్షికోత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారికి నిత్యపూజలతో పాటు విశేష అభిషేకాలను నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి విశేష అవతారంతో అలంకరించి నిత్య హోమం, వేదపారాయణం, మహాచండీహోమం, తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం సరస్వతీ మూల మంత్ర హోమం, సరస్వతి అమ్మవారికి లక్షమల్లెలతో పుష్పార్చన, నీరాజన మంత్రపుష్ప పూజలు జరగగా భక్తులు అధిక సంఖ్యంలో పాల్గొని అమ్మవారిని పూజించారు.

ఆర్టీసీ డ్రైవర్ విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు

రాయదుర్గం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): హెచ్‌సీయూ ఆర్టీసీ డిపోకు చెందిన ఎలక్ట్రిక్ బస్సు డ్రైవర్ పోచయ్య విధులకు ఆటంకం కలిగించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 3న రాత్రి 11.55 గంటలకు సికింద్రాబాద్ నుంచి కొండాపూర్‌కు 10హెచ్‌లో బస్సు నడుపుతుండగా గచ్చిబౌలి కొండాపూర్ సిగ్నల్ యూటర్న్ వద్ద సుమారు 150 మంది రోడ్డుపై చేరి ఆర్‌సీబీ ఐపీఎల్ జట్టు విజయడం సాధించిందని వేడుకలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బస్సుపైకి ఎక్కి అతని విధులను అడ్డుకొని ఇబ్బంది కలిగించారు. దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురికావడమే కాకుండా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో డ్రైవర్ గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

సీఎంఆర్‌ఎఫ్‌తో పేదలకు మేలు : ఎమ్మెల్యే

పేట్‌బషీరాబాద్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతోందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గాజుల రామారం భవానీనగర్‌కు చెందిన వై. నర్సమ్మ, చింతల్ ద్వారకానగర్‌కు చెందిన బి. అంజనేయులు, కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన శ్వేత ఆరోగ్య పరిస్థితి బాగోకపోవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయించారు. ఇందుకు సంబంధించిన ఎల్‌ఓసీ పత్రాలను లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే బుధవారం అందజేశారు.


దుండిగల్‌లో జరిగిన సదస్సులో పాల్గొన్న ఆర్‌డీఓ శ్యామ్ ప్రకాష్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ మతిన్

ప్రశాంతంగా రెవెన్యూ సదస్సులు

- దుండిగల్‌లో 170, బహదూర్‌పల్లిలో 13 దరఖాస్తులు
- ఎక్కువ అసైన్డ్ భూములకు పాస్‌బుక్స్ కోసం..

దుండిగల్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): దుండిగల్, బహదూర్‌పల్లి గ్రామాల్లో 2వ రోజు రెవెన్యూ సదస్సులు ప్రశాతంగా కొనసాగాయి. దుండిగల్‌లో ఆర్‌డీఓ శ్యామ్ ప్రకాష్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ మతిన్‌లు సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సులకు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దుండిగల్‌లో నిర్వహించిన సదస్సులో భూములకు సంబంధించిన వివిధ సమస్యలపై దాదాపు 170 మంది రైతులు అధికారులకు దరఖాస్తులు సమర్పించారు. అదేవిధంగా బహదూర్‌పల్లిలో 13 దరఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా దుండిగల్‌లో సర్వే 453,454ల్లో దాదాపు 430 ఎకరాలకు పైగా ప్రభుత్వ అసైన్డ్ భూమి ఉంది. ఈ భూమిపై అప్పట్లోనే వ్యవసాయం చేస్తున్న రైతులకు లావణ్య పట్టాలను కూడా పంపిణీ చేశారు. అప్పటి నుంచి రైతులు ఆ భూములను తమ ఆధీనంలో ఉంచుకున్నారు. చాలా మంది క్రయ, విక్రయాలు కూడా చేశారు. గత ప్రభుత్వ హయాం నుంచి ఆ భూముల్లో ఐటీ పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ ఆదేశాల మేరకు పలుమార్లు సర్వే కూడా చేశారు. కానీ ఏ సంస్థకు అధికారికంగా కేటాయించలేదు. ఈ మధ్య కాలంలో ప్రస్తుత ప్రభుత్వం అసైన్డ్ భూములను ఆధీనంలో ఉంచుకున్న వారు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో దుండిగల్‌లో జరిగిన రెవెన్యూ సదస్సులో గ్రామానికి చెందిన రైతులు భారీగా వచ్చి, తమ ఆధీనంలో ఉన్న భూములకు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు లు సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ నిజంగా ఆ భూముల్లో వ్యవసాయం చేసుకున్న రైతులను గుర్తించి తప్పకుండా పాస్ పుస్తకాలు ఇస్తాం అన్నారు. బహదూర్‌పల్లిలో 13 దరఖాస్తులు రాగా, అందులో సర్వేనెంబర్లు 131, 227ల్లో పూర్తిగా అసైన్డ్ భూమి ఉంది. ఇక్కడ కూడా పాస్ పుస్తకాలు ఇవ్వాలని రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 13 వరకు అన్ని గ్రామాల్లో ఈ సదస్సులు కొనసాగుతాయని అధికారులు చెప్పారు. సదస్సుల్లో డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.


తడి, పొడి చెత్త కాలనీవాసులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది

తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన

నిజాంపేట్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్‌లో ఈనెల 2న ప్రారంభమైన 'ఒక మార్పు -అభివృద్ధికి మలుపు' కార్యక్రమం బుధవారం 3వ రోజు కొనసాగింది. వంద రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్త వేసే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కాలనీల కూడల్లో దీనికి సంబంధించిన బ్యానర్ ఏర్పాటు చేసి, కూడళ్ల వద్దకు వచ్చే ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఎస్‌హెచ్‌జీ ఉమెన్స్, ఎన్‌జీఓస్, ఆర్‌డబ్ల్యూఏ సిటిజన్స్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేస్తూ, అభివృద్ధికి నడుం బిగించాలని కమిషనర్ సాబేరు అలీ కోరారు.


పిచ్చి మొక్కలతో నిండి ఉన్న ఓపెన్ ప్లాటు

పాములకు ఆవాసంగా ఓపెన్ ప్లాటు

కుత్బుల్లాపూర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి ప్రతాప్‌రెడ్డి కాలనీలోని ఓపెన్ ప్లాటులో పిచ్చి మొక్కలు, గడ్డి ఏపుగా పెరగడంతో పాములకు ఆవాసంగా మారింది. ఇటీవల ఓ పాము అక్కడికి రావడంతో స్థానికుల ఫిర్యాదుతో స్నేక్ సొసైటీ సభ్యులు వచ్చి పట్టుకొని తీసుకెళ్లారని స్థానికులు చెప్పారు. అదే విధంగా దోమలు పెరిగిపోయి తమకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయంటున్నారు. అధికారులు, సంక్షేమ సంఘం ప్రతినిధులు స్పందించి ఓపెన్ ప్లాటులోని పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

బక్రీద్ సందడి షురూ



కుత్బుల్లాపూర్‌లో బక్రీద్ సందడి మొదలైంది. ఈనెల 7వ తేదీన ఈద్ నేపథ్యంలో గొర్రెలు, మేకల విక్రయాలు ప్రారంభమయ్యాయి. హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతం సమీపంలో బుధవారం మేకలు, గొర్రెల విక్రయ శాలలు వెలిశాయి. ఒక్క గొర్రె రూ.14 వేల నుంచి రూ.20 వేల వరకు , మేకలు రూ.20 వేలకు పైగా విక్రయిస్తున్నారు. పరిసర ప్రాంతాలకు చెందిన ముస్లింలు వాటిని కొనుగోలు చేసేందుకు భారీగా తరలివస్తున్నారు. - (కుత్బుల్లాపూర్, ఆంధ్రజ్యోతి)

పర్యావరణాన్ని రక్షించుకుందాం !

- అడవుల ధ్వంసాన్ని అడ్డుకుందాం
- కాలుష్య నివారణకు కృషి చేద్దాం
- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం

చెట్లను పరిరక్షించండి

ప్రకృతి సమతుల్యతను కాపాడడానికి పచ్చని చెట్లను పెంచాలని పలువురు శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సహజంగా, ఏపుగా పెరిగే చెట్లతో ఆరోగ్యంతో పాటు జీవవైవిధ్యాన్ని పరిరక్షించవచ్చు. నేడు అక్రమార్కులు వనరులను దోచుకొనే క్రమంలో అడవులను, పచ్చని చెట్లను ధ్వంసం చేస్తున్నారు. దీంతో జీవవైవిధ్యాన్ని, ప్రకృతి సమతుల్యత దెబ్బ తింటోంది. నేడు విపరీతంగా పెరిగిపోయిన కాలుష్యం కారణంగా ప్రజలు కేన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు, కార్బన్, గుండె సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారు. చెట్లను ధ్వంసం చేయడం వలన పర్యావరణం దెబ్బతింటోంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా జీవవైవిధ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరం.



పర్యావరణాన్ని పరిరక్షించాలి



మానవాళి మనుగడకు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పర్యావరణం లోపంతో కాలుష్యం పెరిగి భూమిపై నివశించే ప్రాణకోటికి ముప్పు వాటిల్లుతోంది. కాలుష్య నివారణకు ముఖ్యంగా ప్లాస్టిక్‌ను నిషేధించడం, అడవులను పరిరక్షించడం, కాలుష్య చర్యలు వంటివి చేపట్టాలి. రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యంతో ప్రజలు క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధి,గొంతు సమస్యల బారిన పడుతున్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా ఉండడానికి పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. - కోలా రవీందర్‌ముదిరాజ్, పర్యావరణ ప్రేమికుడు

షాపూర్‌నగర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ప్రకృతిలో జీవులు మనుగడ సాగించేందుకు పర్యావరణ సమతుల్యత ఎంతో అవసరం. ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన పెంచడం, ప్రజలను చైతన్య పర్చడం, పర్యావరణానికి అనుకూలమైన చర్యలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. పర్యావరణ సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు.

- ప్రజలు తమ బాధ్యతను గుర్తించి పర్యావరణ పరిరక్షణకు సహకరించడానికి సహాయపడుతుంది. పర్యావరణ దినోత్సవం ప్రజలను, సంస్థలను పర్యావరణానికి అనుకూలమైన చర్యలు తీసుకోవడానికి ప్రోత్సహిస్తుంది. చెట్లు పెంచడం, స్వచ్ఛత కార్యక్రమాలు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, స్థిరమైన పద్ధతులను ఉపయోగించినపుడే పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది.

జీవవైవిధ్యంతోనే మనుగడ

భూమండలంపై మనతో పాటు జీవుల మనుగడ కూడా ముఖ్యమే. ప్రకృతిలో మానవ మనుగడ సాగించాలంటే జీవవైవిధ్యం ముఖ్యమైనది. భూమిపై ఉన్న అన్ని జీవులు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉండాలి.

ఉన్నత స్థితిలో ఉన్న మానవులు పదికాలల పాటు ఆరోగ్యంగా ఉండాలంటే భూమిపై ఉన్న అడవులు, ఇతర జీవులను మనమే పరిరక్షించాల్సి ఉంటుంది. చెట్లను ధ్వంసం చేయడం వలన ప్రకృతిలో ప్రళయాలు, విపత్తులు సంభవిస్తాయి.


నిల్వ ఉన్న నీటిని తొలగిస్తున్న ఎంటమాలజీ సిబ్బంది

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

హైదర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలోని పాపారాయుడు నగర్, బాలకృష్ణనగర్, దీనబంధు కాలనీల్లో ఎంటమాలజీ సిబ్బంది పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి నీరు నిల్వవున్న ప్రాంతాలు, వస్తువులను తనిఖీ చేశారు. నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెంది ఎలాంటి రోగాలు వస్తాయో ప్రజలు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నీటి సంపులు, బిల్డింగ్‌పైన సింటెక్సులు, పూల కుండీలు, పూల కుండీల కింద ఉండే ప్లాస్టిక్ ప్లేట్లు, పగిలిపోయిన ప్లాస్టిక్ డబ్బాలు వంటి వాటిల్లో నీరు నిల్వలేకుండా చూడాలని ప్రజలకు సూచించారు.

మున్నూరు కాపులకు పటేల్ గెజిట్ కేటాయించాలి

కూకట్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మున్నూరు కాపులకు పటేల్ గెజిట్ కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్ బుధవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే మున్నూరు కాపులు అత్యధిక సంఖ్యలో ఉన్నారన్నారు. వేరే కులస్తుల మాదిరిగా తమ పేరు చివర పటేల్‌గా గుర్తింపు ఉండాలన్నారు. అలా చేస్తే చట్టబద్ధత, ప్రభుత్వ వ్యవస్థలో మున్నూరు కాపులకు ప్రత్యేక స్థానం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం సభ్యుడు వాసాల బాలరాజు, పగడాల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.


ఆది శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న లక్ష్మణ్‌పటేల్ తదితరులు


జార్ఖండ్ అధికారులతో డీసీపీ కోటిరెడ్డి

పేట్‌బషీరాబాద్ పీఎస్‌ను సందర్శించిన జార్ఖండ్ అధికారులు

పేట్‌బషీరాబాద్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జోన్ డీసీపీ పరిధిలోని మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లోని సఖీ సెంటర్, పేట్‌బషీరాబాద్‌లోని సీడీఈడబ్ల్యూ సెంటర్‌ను జార్ఖండ్ సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ కిరణ్‌కుమారి పాసి, సీఐడీ డీఐజీ సంధ్యారాణి మిత్రా బృందం సందర్శించింది.. ఈ సందర్భంగా ఈ సెంటర్‌లో ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వారికి మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, పేట్ బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి వివరించారు. కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్, సిడిఈడబ్ల్యూ సిబ్బంది పాల్గొన్నారు.


అమ్మవారిని దర్శించుకుంటున్న డాక్టర్ మల్లారెడ్డి

ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలి

జీడిమెట్ల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఆలయాలను అభివృద్ధి చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్. మల్లారెడ్డి అన్నారు. బుధవారం రోడామిస్త్రీ నగర్‌లోని మధుర మీనాక్షి, వీరభద్రస్వామి ఆలయంలో జరిగిన అమ్మవారి బోనాల ఉత్సవాలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయినాథ్, శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మంజునాథ్ పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

- సర్వే నం. 307 ప్రభుత్వ స్థలంలోని నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు

గాజులరామారం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులు బుధవారం ఉక్కు పాదం మోపారు. గాజుల రామారం డివిజన్‌లోని రావినారాయణరెడ్డి నగర్ లోని సర్వే నం. 307లోని ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన మూడు గదులను, ఒక బేస్‌మెంట్, నిర్మాణంలో ఉన్న మరొక నిర్మాణాన్ని ఆర్‌ఐ కలీల్ సిబ్బందితో కలిసి ఎక్సకలేటర్ సహాయంతో నేల మట్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని , గతంలో ఈ ప్రాంతంలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చి వేశామని అన్నారు. ఈ సర్వేనెంబరు ఏపీఎస్‌ఎఫ్‌సీకి కేటాయించిందని, ఆ భూములు ఆక్రమణలకు గురవుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. 307 సర్వే నెంబరులో జరుగుతున్న అక్రమాల గురించి ఎస్‌ఎఫ్‌సీ అధికారులకు తెలియజేశామని, వారికి కేటాయించిన భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకుంటే కబ్జాలకు గురికావన్నారు. కబ్జాదారులు తక్కువ ధరకు భూమిని విక్రయిస్తుంటే వారి మాటలు నమ్మి ప్రజలు కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేసి, నిర్మాణాలను చేపడితే చట్ట రీత్యా నేరమన్నారు. ప్రభుత్వ భూముల్లో కబ్జాచేసి క్రయ విక్రయాలు సాగిస్తున్న భూ కబ్జాదారులపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాం అన్నారు.


గదులను కూల్చి వేస్తున్న ఎక్సకలేటర్

టీబీ రహిత దేశాన్ని నిర్మిద్దాం

కూకట్‌పల్లి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్తిభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐ టెక్నాలజీతో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మమత, టీబీ నియంత్రణ సూపర్‌వైజర్ మోహన్ తెలిపారు. బుధవారం కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లో 117 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, 14 మంది అనుమానితులను గుర్తించామన్నారు. ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని, శ్వాస తీసుకున్నప్పుడు ఛాతీలో నొప్పి, అసౌకర్యం, అలసట, బలహీనత వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. క్షయ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే, నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని తెలిపారు.


టీబీ నివారణపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

వైభవంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం

అల్లాపూర్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడురోజులుగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో 3వ రోజైన బుధవారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించగా వేల సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. స్వామి వారి లడ్డూను తలాటం శ్రీనివాసరావు దంపతులు రూ.1,10,116లకు వేలం పాటలో దక్కించుకున్నారు. కార్యక్రమాలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు కాయతి యాదవ రెడ్డి, పిల్లి తిరుపతి, సిరికి శ్రీనివాస్, బోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.


కార్మికుడికి గ్రాట్యుటీ డబ్బును అందజేస్తున్న రవి

కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

- బీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు రవి

షాపూర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): కార్మికులకు ఎక్కడ అన్యాయం జరిగినా వారిపక్షాన నిలిచి న్యాయం జరిగేదాక పోరాడతామని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. బుధవారం షాపూర్ నగర్‌లోని తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్మికుడికి గ్రాట్యుటీ డబ్బులు అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ఆర్‌జేపీ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ కంపెనీలో వంశీ అనే కార్మికుడు ఐదేళ్లుగా పని చేస్తున్నాడన్నారు. అనివార్య కారణాల వల్ల అతడు ఆ కంపెనీలో డ్యూటీ మానేశాడు. అయితే అతడికి చెల్లించాల్సిన గ్రాట్యుటీ డబ్బులు రూ. 30 వేలు యాజమాన్యం ఇవ్వకపోవడంతో పలుమార్లు తిరిగినా, యాజమాన్యాన్ని వేడుకొన్నా ఫలితం లేకపోవడంతో కార్మిక నాయకుడు రవిని కలిసి తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. దీంతో రవి యాజమాన్యంతో పలుమార్లు చర్చలు జరిపి కార్మికునికి డబ్బులు ఇప్పించారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం !

- పెద్దనాలాలో పేరుకుపోయిన చెత్త
- నిలిచిపోతున్న మురుగు నీరు
- దుర్గంధంతో నాలా పరిసరాల ప్రజల ఇక్కట్లు

షాపూర్‌నగర్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ పెద్ద నాలాలో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నాలా మార్కండేయనగర్ నుంచి ప్రారంభమై సంజయ్‌గాంధీనగర్-న్యూషాపూర్‌నగర్-షాపూర్‌నగర్ రైతుబజార్ మీదుగా బాలానగర్, నర్సాపూర్ ప్రధాన రహదారిని దాటి జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా, సుభాష్‌నగర్ నుంచి వెళ్తుంది. దీనిపై పలు బస్తీల్లో నిర్మాణాలు జరిగాయి. నాలాకు ఇరువైపులా ప్రమాదాల నివారణకు అధికారులు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేశారు. గతంలో నాలా వల్ల పలు ప్రమాదాలు జరిగాయి. నాలా పక్కన ఇళ్ల యజమానులు బాత్‌రూంలు, టాయిలెట్లు నిర్మించుకోకుండా నేరుగా డ్రైనేజీ నీటిని నాలాలోకి కలిపేశారు. దీంతో నాలాలో చెత్త పేరుకుపోవడం, టాయిలెట్ల నుంచి వచ్చే మల, మూత్రాల కారణంగా విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తోంది. దుర్గంధం వలన నాలా పక్కన నివసించే వారు ఇంట్లో కూర్చుని ప్రశాంతంగా భోజనం చేసే పరిస్థితి లేకుండా పోయింది. ముక్కుపుటాలు అదిరే దుర్వాసనతో ఇళ్లలో ఉండలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలాపై నిర్మాణాలు చేపట్టే వారిపై, బాత్‌రూంలు నిర్మించకుండా నాలాలోకి డ్రైనేజీ నీటిని వదిలే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. నాలాలో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి మురుగునీరు నిలువ ఉండకుండా శుభ్రపర్చాలని పలువురు కోరుతున్నారు.


షాపూర్‌నగర్‌లోని పెద్దనాలాలో పేరుకుపోయిన చెత్త

ప్రమాదవశాత్తూ చెరువులో పడి జాలరి మృతి

పేట్‌బషీరాబాద్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): చెరువులో వేసిన వలను తీసే క్రమంలో చెరువులో పడి జాలరి చెందాడు. గుండ్లపోచంపల్లికి చెందిన చెంచుల నాగరాజు(48) రోజూ మాదిరిగానే స్థానికంగా ఉన్న సోకాయికుంట చెరువులో చేపలు పట్టేందుకు నాగరాజు, దేవేందర్, రాజులతో కలిసి మంగళవారం రాత్రి వలలు వేశాడు. బుధవారం ఉదయం ముగ్గురూ కలిసి వలలను తీసేందుకు చెరువు వద్దకు వెళ్లారు. నాగరాజు నీటిలోని వలను గుంజుతున్న సమయంలో ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతి చెందాడు. 100 డయిల్ ద్వారా సమాచారం అందుకొన్న పేట్‌బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి గజఈతగాళ్లతో మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చారు. దీంతో మృతుడి భార్య లలిత పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.


మృతుడు నాగరాజు